RNI No.APTEL/2011/38267

# ప్రత్యక్ష సాక్షి

తెలుగు దినపత్రిక

సంపుటి : 16 సంచిక : 050 శనివారం 29-08-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-



## గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి పట్టణానికి చెందిన ఆటో ఓనర్ బోట్ల స్వామి (జెస్) టాప్ నెంబర్ 190 గుండెపోటుతో కన్నుమూశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పట్టణ ఆటో యూనియన్ అధ్యక్షులు మొయ్య రాంబాబు నివాళులర్పించారు.

## రాఖీ పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ



సాయి.. ప్రత్యక్ష సాక్షి హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి

రాఖీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి రాఖీ కట్టి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ.."అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ, మహిళలకు రక్షణ, గౌరవం కల్పించే గొప్ప సంప్రదాయం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. మహా లక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరా మహిళా శక్తి ద్వారా స్వయం సహాయక సంఘాలను పారిశ్రామికవే త్తలుగా తీర్చిదిద్దడం, అమ్మ ఆరోగ్యం ద్వారా ప్రతి మహి ళకు ఉచిత ఆరోగ్య పరీక్షలు వంటి పథకాలతో మా ప్రభుత్వం మహిళా సాధికార తకు కట్టుబడి ఉంది. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆడబిడ్డలకు అన్నగా, వారి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఆయన ఆయురారోగ్యాలతో, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తూ రాఖీ కట్టడం చాలా సంతో షంగా ఉంది" అని తెలిపారు.

## ఫిర్యాదు చేసిన 24గంటల్లోనే దొంగను పట్టుకొని దొంగిలించన సొమ్ము రికవరీ చేసిన జగిత్యాల పోలీసులు.. కానిస్టేబిల్స్ జీవన్. చంద్రశేఖర్ లను అభినందించిన పట్టణ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్




కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ 26.8.2026రోజున ఫిర్యాదురాలు షబానా తబస్సుమ్ ఇస్లాంపూర్, జగిత్యాల నివాసురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 25. 8.2026 రోజున అర్ధరాత్రి సమయంలో వారి ఇంటిలో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి దొంగతనం చేసి నగదు మరియు బంగారు నగలు ఎత్తుకెళ్లినారు అని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కే. కుమారస్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా ఈరోజు 27.8.2026 రోజున కరీంనగర్ రోడ్డు జగిత్యాల లో మధ్యాహ్నం సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తినీ ఎస్ ఐ కుమారస్వామి తన సిబ్బందితో కలిసి పట్టుకుని పంచుల సమక్షంలో విచారించగా తన పేరు మొహమ్మద్ షోయబ్, తండ్రి ఎండి హబీబ్ ఖాన్,22 నివాసం ఇస్లాంపూర, జగిత్యాల అని చెప్పి తను చేసిన దొంగతనాన్ని ఒప్పుకొని తన వద్దనున్న నగదు 9000/ మరియు 2.5 గ్రాముల బంగారు నగలు చూపించగా పంచుల సమక్షంలో వాటిని స్వాధీన పరుచుకొని సీజ్ చేసి నిందితుడిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి అట్టి వ్యక్తిని రిమాండ్కు తరలించనైనది అని పట్టణ ఇన్స్పెక్టర్ పీ కరుణాకర్ తెలియపరిచారు. అట్టి దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించి దొంగను అతి తక్కువ సమయంలో పట్టుకున్న కానిస్టేబుల్ జీవన్, చంద్రశేఖర్ లను జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్ అభినందించారు.

## ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యేకు రాఖీ కట్టి ఆశీర్వదించిన వారి సోదరీమణులు..





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

రాఖీ పండుగ సందర్భంగా ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ కి వారి సోదరీమణులు ఆత్మీయంగా కలిసి రాఖీ కట్టారు.

అనంతరం సాంప్రదాయ పద్ధతిలో మంగళ హారతులు ఇచ్చి ఆయనకు ఆశీర్వాదాలు అందించారు.. ఈ సందర్భంగా అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సా హాలతో జరుపుకున్నారు. సోదరీమణుల ప్రేమాభిమా నాలకు దాస్యం వినయ్ భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు..అన్నాచెల్లెళ్ల అనుబంధం, ఆత్మీయతకు రాఖీ పండుగ ప్రతీకగా నిలు స్తుందని, ప్రతి కుటుంబంలో సంతోషాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు..

## రక్షాబంధన్ సందర్భంగా ముఖ్యమంత్రికి చెల్లెలిగా రాఖీ కట్టిన జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి చెల్లెలిగా రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కలిసి ఆనందంగా జరుపుకున్నారు. అంతకుముందు శ్రావణ మాసం మూడవ శుక్రవారం సందర్భంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో అడువాల జ్యోతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉ ండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా అడువాల జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, సౌభాగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సంతోషం నెలకొనాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు.

## రంగసాయిపేటలో రక్షాబంధన్ వేడుకలు..





ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

రంగశాయిపేట లో రక్షాబంధన్ సంబరాలు కాకతీయ సేవా సమితి గౌరవ న్యాయ నిర్ణీత కోల రాము నివాసంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి బుర్ర శృతి తమ్ముడు సందీప్ కుమార్ కు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కోల రాము మాట్లాడుతూ అక్క తమ్ముల ఆప్యాయతలు అన్న చెల్లెళ్ళ అనురాగాలు పంచుకుంటూ ఒకరికి ఒకరు రాఖీ కట్టి వారి మధ్య సంబంధం ఏమిటో తెలుసుకునేలా వాడవాడల ఇంటి ఇంటిలో ఆనందాలు పంచుకున్నారు. ప్రతి ఇంట ప్రతీ ఒక్కరూ సంతోషంగా రాఖీలు ఒక బంధంగా ఉండాలని మనస్ఫూర్తిగా కట్టుకున్నారు. రాఖీ పండుగ ఎప్పుడొస్తుందా మా అన్నయ్య లకు తమ్ముల కు రాఖీలు ఎప్పుడూ కట్టాలి అని ఒకరోజు ముందు నుండే ముఖంలో సంతోషాలను చూపించి కొని మావాళ్ళు మాకు ఎప్పుడూ రక్షణగా ఉంటారని నమ్మకాలు కలిగిన కుటుంబాలు మావి అని ప్రతీ అక్కా చెల్లెలు మనిభావాలతో ఆప్యాయతలు అనురాగాలతో ఉండాలని ఉ ంటామని చాటి చెప్పారు ఉర్సు రోడ్డు లోని ముత్తినేని నరేందర్ నివాసంలో ముత్తినేని విజయ్ చందర్ కు చెల్లెలు శ్రావ్య రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్..

### తొలి జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

జగిత్యాల రూరల్ మండలం చల్గల్ గ్రామంలోని నూతనంగా ప్రతిష్టించిన ముద్ద వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ గారు. స్వామి వారి కృపాకటాక్షతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు అనంతరం అక్కడున్న సోదరి సోదరిమణులతో కలిసి రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాఖీ పౌర్ణమి సందర్భంగా అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ముల మధ్య ఉన్న ఆప్యాయత మరింత బలపడాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆమె ఆకాంక్షించారు. రక్షాబంధన్ మన సంస్కృతి, కుటుంబ విలువలను ప్రతిబింబించే పవిత్రమైన పండుగ అని అన్నారు.జగిత్యాల జిల్లా మరియు నియోజకవర్గ ప్రజలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అయిల్నేని ఆనంద్ రావు గ్రామ సర్పంచ్ జున్ను రాజేందర్ నాయకులు పడిగేలా గంగారెడ్డి ఆనంద్ రావు ఎల్ల రాజన్న,చెట్లపెల్లి సత్యం ప్రవీణ్ గౌడ్ ,బాలే చందు, యాళ్ళ మహేష్,బొల్లరపు ముత్యం,నలువాల తిరుపతి,జున్ను వెంకటేష్, కోల వెంకటేష్ ఓగులపు వెంకట రెడ్డి, బందేల రెడ్డి, మగ్గిడి రాజన్న, ఇప్పల గంగాధర్, వీరబత్తిని శ్రీనివాస్,బందేల మల్లయ్య, బందేల అనిల్,శేఖర్, పవన్ కళ్యాణ్, తరాల వెంకటేష్,వంశీ,రాజేందర్ లక్ష్మణ రావు తదితరులు ఉన్నారు.

## పద్మశాలి సంఘ భవనంలో రాఖీ పౌర్ణమి జంధ్యాల ధారణ కార్యక్రమం..



డి సుధాకర్ ప్రత్యక్షసాక్షిమెట్‌పల్లి టౌన్


జగిత్యాలజిల్లా మెట్‌పల్లిహౌపట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి జంధ్యాల ధారణహౌహౌసందర్భంగా పద్మశాలి సంఘ భవనంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు ధ్యాన పెల్లి రాజారాం గారి ఆధ్వర్యంలో జంధ్యాల దారుణ ఘనంగా జరిగిందిహౌహౌమార్కండేయ ఆలయం నుండి శివాలయం వరకు మార్కండేయు స్వామివారినిహౌహౌసేవ పల్లకిలో ఊరేగింపుగా వెళ్లి శివాలయం వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పద్మశాలి ఆలయ భవనంలో జంధ్యాల లకు పురోహితులు బుక్క మఠం సంతోష్ హౌహౌప్రత్యేక పూజలు చేసి పద్మశాలి కుల బాంధవులు జంధ్యాలు ధారణహౌహౌజరిగిందిహౌహౌఅనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ధ్యావనిపెల్లి రాజారామ్ సంకు ఆనందు అన్నం నాగరాజు బేతు భాస్కర్ ధర్మపురి వేణుగోపాల్ గజం రవి గుంటుక గౌతం మర్రి భాస్కర్ బొప్పరాతి లక్ష్మణ్ దావనపెల్లి గణేష్ తదితరులు పద్మశాలికుల బంధువులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి యోగా పోటీలు

### జిల్లా యోగ అధ్యక్షుడు బొలిశెట్టి కమలాకర్

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ జిల్లా యోగా అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వివిధ విభాగాలలో యోగాసనా పోటీలు రేపు అనగా శనివారం రోజున ఉ దయం ఎనిమిది గంటలకు ఓ సిటీ స్టేడియం లో జరుగునని జిల్లా అధ్యక్షులు బోలిశెట్టి కమలాకర్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన యోగా క్రీడాకారులు సెప్టెంబర్ నెలలో జరిగే రాష్ట్రస్థాయి యోగా పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలు 8 సంవత్సరాల నుండి 45 సంవత్సరల వయస్సు గల వారికి వివిధ యోగ ఆసనాలు పోటీలు నిర్వహించబడును. ఈ పోటీలు బాల బాలికలకు మరియు పురుషులకు మరియు మహిళలకు నిర్వహించబడును. యోగా పోటీలలో పాల్గొనే క్రీడాకారులు తగు వయసు నిర్ధారణ గుర్తింపు కార్డును జిరాక్స్ కాపీ తీసుకురావాల్సిందిగా తెలిపారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.





9502002308 బొలిశెట్టి కమలాకర్ అధ్యక్షులు.

8555859650 పి రవీందర్.

9966904805 కె రజిత.

## తెలుగుకు పునర్వైభవం తేవాలి.. తెలుగుకు పట్టిన తెగులును వదిలించాలి..

2లో

# తెలుగుకు పునర్వైభవం తేవాలి.. తెలుగుకు పట్టిన తెగులును వదిలించాలి..

## తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా

జంతువుల నుండి మానవుని వేరు చేసేది భాష ఒక్కటే. భాష లేకపోతే మన భావాలను ఇతరులతో వ్యక్తీకరించడం సాధ్యం కాదు. సమాజం ద్వారా వ్యక్తి లోనికి ప్రవేశించి వ్యక్తిని సామాజికుడిని చేసేది మాతృభాష. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విజ్ఞానాన్ని తెలుసుకోవడం, తెలుసుకున్న జ్ఞానాన్ని అనుభవాన్ని సంస్కృతిని, సంప్రదాయాన్ని తర్వాతి తరాలకు అందించడానికి ఉపకరించే సాధనం మాతృభాష. గతానికి వర్తమానానికి భవిష్యత్తుకు వారధి కూడా మాతృభాషే. భాష అనేది చరిత్ర గమనానికి, సామాజిక పరిణామానికి మూలాధారం. మాతృభాష అనగా శిశువుకు తల్లి ఉగ్గుపాలతో నేర్పినటువంటి భాష. ఈ మాతృభాష ప్రతి శిశువుకు సహజంగా ఎలాంటి ప్రయత్నం అవసరం లేకుండానే వస్తుంది. మాతృభాష ద్వారా నేర్చుకున్న విద్య సులభంగా అవగత మవుతుంది. అంతేకాక విద్యార్థిలో ఉన్న సృజనాత్మక శక్తులను వెలికి తీస్తుంది. తద్వారా ఇతర భాషలు నేర్చుకోవడానికి మాతృ భాష ఎంతో సహాయకారిగా ఉంటుంది.

ఇదంతా గత కాలం గురించి పూర్తిగా తెలిసిన తెలుగు వారికి, తెలియనిది ఏమీ కాదు. ఆంగ్ల మాధ్యమంలో చదివితే పిల్లలు గొప్పవారు కాగలరని, తెలుగు మాట్లాడితే చులకన అనే భావన వల్ల, ఆంగ్ల భాషకు ప్రాధాన్యత పెరిగి, తెలుగు భాష నిరంతర నిర్లక్ష్యానికి గురి అవుతున్నది. తెలుగు భాషను నికోలే కొంటి "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని 1402 లోనే ప్రశంసించారు. పరభాష ద్వారా ప్రాథమిక తరగతుల విద్యార్థులకు పాఠాలు చెప్పే విధానం పూర్తిగా అశాస్త్రీయమని, కాలహరణ హేతువని, బావి పౌరులను బానిసలుగా చేస్తుందని విద్యా వేత్తలు అభిప్రాయ పడుతున్నారు. పిల్లల సొంత ఆలోచనలను పెంపొందించడానికి, వారి సాంస్కృతిక బానిసత్వానికి మార్గం ఏర్పడుతుందని, విజ్ఞానానికి - విద్యార్థులకు మధ్య ఒక అడ్డుగోడలా సృష్టిస్తుందని, తమ చుట్టూ ఉన్న జీవిత విలువలను తెలియని విద్యార్థులను, విషయ పరిజ్ఞానం లోతుగా తెలీని, ఉపాధ్యాయులు చెప్పింది చెప్పినట్లు, నోట్సు కాపీ చేస్తూ, కంఠస్తం చేసే యంత్రాలుగా మారుస్తుందని విద్యాధికుల, మానసిక శాస్త్ర వేత్తల భావన. తనకు అర్థం కాని, సాధికారికత ఏమాత్రం చేకూర్చని భాషకు సంబంధించిన విషయాలను, బట్టీ పట్టీ తమ తల్లిదండ్రులను మురిపింప చేస్తూ, తమను తాము, తమ పోషకులను, మోసం చేసుకోవడం అవుతుందని విజ్ఞులు, ప్రాజ్ఞులు ఎంత మొత్తుకున్నా, అర్థం చేసుకునే వారు భూతద్దానికీ అగుపించడం లేదంటే అతిశయోక్తి లేదు...

మొగల్ చక్రవర్తి ఔరంగజేబు అరబ్బీ భాషలో తనకు పాఠాలు బోధించి, తన బాల్యం అంతా వృధా పరిచారని, తన గురువుకు రాజ్య బహిష్కరణ లాంటి తీవ్ర శిక్ష విధించిన విషయం చరిత్ర చెప్తుంది. ఔరంగజేబు తన గురువుకు రాసిన నాటి చారిత్రాత్మక ఉత్తరాన్ని 1910లో కొమర్రాజు లక్ష్మణరావు తెలుగులోకి అనుమతించడమే కాక, తన కాలం నాటి ఆంగ్ల మాధ్యమం చదువుల వల్ల భవిష్యత్ తరాలు ఔరంగజేబు లాగా మనలను తప్పు పడతాయని హెచ్చరించారు. ప్రఖ్యాత ఆంగ్ల కవి విలియం షేక్స్పియర్ ఏమి చదవుకుని, ఆంగ్ల సాహిత్య శిఖరంలా




ఎదిగారనేది అర్థం చేసుకోవాలి. భారతావనిలో హిందీ 366 మిలియన్ల, బెంగాలీ 83 మిలియన్ల, తెలుగు 74 మిలియన్ల, తర్వాత మరాఠీ 72, తమిళం 61, కన్నడం 55, ఉర్దూ 52, గుజరాతీ 46, మలయాళం 33, ఒరియా 33 మిలియన్ల మంది మాట్లాడుతూ 10 స్థానాలలో ఉన్నారు. వాస్తవానికి తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నది తెలుగు జాతి. ప్రపంచంలో "మా తల్లి భాష మాకొద్దు, ఇతర భాషల ముద్దు" అని చెప్పగలిగే జాతి ఏదైనా ఉంది అంటే నిస్సిగ్గుగా అది తెలుగు జాతి మాత్రమే. "తెలుగుకు" పట్టిన ఈ "తెగులు" ఈనాటిది కాదు. కాలక్రమేణ, అవిభక్త ఆంధ్ర దేశం పూర్తిగా మారిపోయి ప్రస్తుతం ఆంగ్ల దేశంగా రూపుదిద్దుకుంటోంది.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో, కేజీ నుండి పూర్తిగా ఆంగ్ల మాధ్యమం పెడదామన్న మాజీ సీఎం జగన్ ప్రభుత్వ నిర్ణయాన్ని, హై కోర్టు నిర్ద్వందంగా త్రోసి పుచ్చింది. ఇదైనా పాలకులకు గుణపాఠం కావాలి. ప్రైవేటు పాఠశాలలో తెలుగు మాధ్యమంలో, ప్రాథమిక విద్య దాదాపు కనుమరుగయింది. తెలుగు భాషకు... తెలుగు తనానికి చోటు లేకుండా పోతున్నది. ఈ తరం విద్యార్థులకు తెలుగు ప్రాచీన వైభవం, సంస్కృతి సంప్రదాయాల పట్ల కనీస అవగాహన లేకుండా పోతున్నది. దేశ భాషలందు "తెలుగు లెస్స" అన్న నానుడి దేశ భాష లందు "తెలుగు లెస్" అనే దురవస్థకు రాబోతోంది. తెలుగు రాష్ట్రాలలో తెలుగును నిర్లక్ష్యం చేస్తుంటే.... దేశ ప్రధాని నరేంద్ర మోడీ, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉంటూ, అహమ్మదాబాద్, సూరత్ లాంటి పట్టణాలలో, తెలుగు వారికోసం తెలుగు మాధ్యమ బడులు నడిపారు. ఇప్పటికీ అవి నడుస్తూనే ఉన్నాయి. అంతే కాదు, 2017లో కేంద్ర ప్రభుత్వ బళ్ళలో కూడా తెలుగు తప్పని సరి అని ప్రధాని అన్నారు కూడా. భారత ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, "మాతృ భాష కళ్ళ వంటిది, పరాయి భాష కళ్ళద్దాల వంటిది, కళ్లు లేకుండా, అద్దాలు పెట్టుకోవడం వల్ల ఉపయోగం శూన్యం". అన్న మాటలను మననం చేసుకోవాలి. గొప్పలను ప్రదర్శించడం కాదు... గొప్పలను నిలబెట్టు కోవడమే గొప్ప.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్, 9440595494

# బాధ్యతా రాహిత్యానికి మూల్యం చెల్లించక తప్పదా..?

## విచారణకు వచ్చిన జగిత్యాల రేంజ్ ఆఫీసర్ పద్మారావు



దొంతి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మల్లాపూర్

ఈనెల 25వ తేదీ మంగళవారం మల్లాపూర్ మండలం లోని ఓబులాపూర్ దాబాలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు చెందిన అధికారులు మద్యం సేవించినట్లు వచ్చిన వార్తలు పెద్ద దుమారమే రేపాయి. దాబాలో కూర్చున్న అధికారులపై ఉన్నత అధికారులు కఠినంగానే వ్యవహరించినట్లుగా తెలుస్తుంది. సంబంధిత అంశంపై శుక్రవారం జగిత్యాల రేంజ్ ఆఫీసర్ పద్మారావు విచారణ నిమిత్తమై ఓబులాపూర్ దాబాకు వచ్చినట్లు తెలియజేశారు. సంబంధిత అంశము పై అధికారులు వాస్తవంగా మద్యం సేవించారా, లేదా కేవలం భోజనం మాత్రమే చేసి వెళ్లారా అన్న కోణంలో విచారణ చేసినట్లుగా తెలియజేశారు. విచారణ అంశాలను ఉన్నతాధికారులకు అందిస్తామని తదుపరి ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాల్సి ఉంటుందని తెలిపారు. ఈ విచారణ కార్యక్రమంలో వీరి వెంట రాయికల్ రేంజ్ అధికారి భూమేష్, మొబైల్ పార్టీ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సురేష్ కుమార్, బీట్ ఆఫీసర్ సత్తార్, తదితరులు పాల్గొన్నారు. ఏది ఏమైనప్పటికీని విధి నిర్వహణలో మద్యం సేవించడం అనేది చట్టవిరుద్ధం.రేంజ్ ఆఫీసర్ అనే ఉన్నత హోదాలో ఉండి కూడా ఇలా ప్రవర్తించడం సామాన్యులను సైతం విస్మయపరుస్తుంది. ఇలాంటి అధికారులపై ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాల్సి ఉంటుంది.

# మైదానంలో గంట.. ఆరోగ్యం మీ వెంట

## ఏక్ గంట్ ఖేల్ కే మైదాన్ మే అంటూ సందేశం





ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా సుల్తానాబాద్ ఖేల్ ఇండియా సెంటర్‌లో శుక్రవారం వివిధ క్రీడా కార్యక్రమాలు నిర్వహించారు.స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.తొలిరోజు మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం క్రీడాకారులు, విద్యార్థులకు వివిధ క్రీడలు, వ్యాయామాలపై అవగాహన కల్పించారు. 'ఏక్ గంట్ ఖేల్ కే మైదాన్ మే' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ రోజూ కనీసం గంటసేపు మైదానంలో క్రీడలు, వ్యాయామానికి కేటాయించాలని సందేశమిచ్చారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరూ ఒత్తిళ్లకు గురవుతున్నారని, ఆరోగ్యంగా ఉండేందుకు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం అవసరమన్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు వయస్సుతో సంబంధం లేకుండా ప్రతిరోజూ ఒక గంట మైదానంలో గడపాలని సూచించారు. క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. క్రీడలు కేవలం పోటీలకు మాత్రమే పరిమితం కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగం కావాలని నిర్వాహకులు సూచించారు. మైదానంలో ప్రతిరోజూ కొంత సమయం గడపడం ద్వారా శారీరక చురుకుదనం పెరుగుతుందని, ఆరోగ్య సమస్యలను దూరంగా ఉంచుకోవచ్చని తెలిపారు.జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులకు సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో అరటిపండ్లు పంపిణీ చేశారు. క్రీడాకారులు ఉత్సాహంగా వివిధ క్రీడా, వ్యాయామ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి ఏ. సురేష్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, కార్యదర్శి అమీరిశెట్టి తిరుపతి, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ అంతటి శంకరయ్య, కోచ్ గెల్లు మధుకర్, ఫిజికల్ డైరెక్టర్లు టి. ప్రణయ్, కె. వెంకటేష్, రాకేష్, అజ్జు, ఎల్లరాజు, సాధుల సుగుణాకర్, ఆయుబ్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు..

## జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయికి..రాఖీ కట్టిన బాల సదన్ బాలికలు

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో రక్షాబంధన్ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ చాంబర్ లో కలెక్టర్ చాహత్ బాజ్ పాయికి సుబేదారిలోని బాలసదన్ బాలికలు రాఖీ కట్టారు. రాఖీ పర్వదిన ప్రాముఖ్యతను జిల్లా కలెక్టర్ వివరిస్తూ అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల ఆత్మీయతకు, ఆప్యాయతకు అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని వివరించారు. బాల సదన్ బాలికలకు రక్షణగా నిలబడాలని తెలిపారు.

ఈ వేడుకలలో బాలికలకు కలెక్టర్ రాఖీ కట్టారు. రక్షాబంధన్ రోజున తనకు రాఖీని కట్టిన బాలిక లకు జిల్లా కలెక్టర్ రక్షాబంధన్ శుభాకాం క్షలు తెలియజేశారు. రాఖి పర్వదిన సందర్భంగా జిల్లా కలెక్టర్ తో కలిసి వేడుకలు జరుపుకోవడం పట్ల బాలికలు ఆనందం



వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, బాల సదన్ సూపరింటెండెంట్ కళ్యాణి, బాల సదన్ బాలికలు, సిబ్బంది పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు..



ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్

సుల్తానాబాద్ లో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు, నాకు నీవు రక్ష ...నీకు నేను రక్ష అంటూ సోదరీమణులు సోదరులకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు, అలాగే సుల్తానాబాద్ తో పాటు ఎలిగేడు, జూలపల్లి మండలాల్లోనూ రక్షాబంధన్ వేడుకలను ప్రజల ఘనంగా జరుపుకున్నారు.

# మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజుకు.. రాఖీ కట్టిన వారి సోదరీమణులు

ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

రాఖీ పండుగ సందర్భంగా అన్నాచెల్లెళ్ల ఆత్మీయత రాఖీ పండుగ సందర్భంగా కార్పొరేటర్ మామిండ్ల రాజుకి వారి చెల్లెల్లు రాఖీ కట్టి అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ప్రేమానురాగాలను చాటుకు న్నారు.ఈ సందర్భంగా సోదరి ప్రేమతో కట్టిన రాఖీని ఆప్యాయంగా స్వీకరించిన మామిండ్ల రాజు, అన్నాచెల్లెళ్ల అనుబంధం ఎల్లప్పుడూ ఇలాగే సంతోషం గా, ప్రేమతో కొనసాగాలని ఆకాంక్షించారు.అన్నాచెల్లెళ్ల పవిత్ర బంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు .



# విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మరో ఉద్యమం..

## అమరవీరుల స్ఫూర్తితో ప్రజలు పోరాడాలి... సిపిఐ హనుమ కొండ జిల్లా కమిటీ




సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

విద్యుత్ రంగాన్ని ప్రైవేటీక రించే కేంద్ర ప్రభుత్వ విధానా లను తిప్పికొట్టేందుకు ప్రజలు మరో పెద్ద ఉద్యమానికి సిద్ధం కావాలని సిపిఎం సీనియర్ నాయకులు సారంపల్లి వాసు దేవరెడ్డి, జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. విద్యుత్ సంస్కరణలు, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 2000 ఆగస్టు 28న జరిగిన 'చలో అసెంబ్లీ' పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ అమర వీరులు రామకృష్ణ, బాల స్వామి, విష్ణువర్ధన్‌రెడ్డిలకు శుక్రవారం ఘనంగా నివాళు లర్పించారు.హనుమకొండలోని సుందరయ్య భవన్ సీపీఎం జిల్లా కార్యాలయంలో అమరవీరుల చిత్రపటాలకు పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సారం పెల్లి వాసుదేవరెడ్డి, జి. ప్రభాకర్ రెడ్డి లు మాట్లాడుతూ.. ఆనాడు విద్యుత్ భారాలకు వ్యతిరేకం గా ప్రజలు సాగించిన పోరాటం ఫలితంగానే నేటికీ ప్రభుత్వాలు విద్యుత్ చార్జీల పెంపుపై ఆచితూచి వ్యవహరిస్తు న్నాయని అన్నారు.పోరాట ఫలితమే ఉచిత విద్యుత్.. వ్యవసా యానికి ఉచిత విద్యుత్, పేదలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ వంటి నిర్ణయాలు ప్రజా ఉద్యమాల ఫలితమేనని అన్నారు. ఆనాటి పోరాటంలో ముగ్గురు అమరులైనప్పటికీ, వారి త్యాగాలు విద్యుత్ రంగంలో ప్రజల హక్కుల పరిరక్షణకు స్ఫూర్తిగా నిలిచాయని పేర్కొన్నారు. విద్యుత్ చార్జీల పెంపునకు ప్రభుత్వాలు ప్రయత్నించిన ప్రతిసారీ ప్రజా ఉద్యమాల ప్రభావం ప్రభుత్వాలపై ఉంటోందన్నారు.విద్యుత్ ప్రైవేటీకరణ ప్రమాదం.. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగంలో సంస్కరణల పేరుతో ప్రైవేటీకరణకు ప్రయత్నిస్తోం దని వారు ఆరోపించారు. రాష్ట్రాల పరిధిలో ఉన్న విద్యుత్ రంగంపై కేంద్రం మరింత నియంత్రణ సాధించే ప్రయత్నాలు జరుగుతున్నా యని, సబ్సిడీలను పరిమితం చేయాలని రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తున్నారని విమర్శించారు. విద్యుత్ రంగాన్ని పూర్తిగా ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే భవిష్యత్తులో సామాన్యులు, రైతులపై తీవ్ర భారాలు పడే ప్రమాదం ఉందన్నారు. విద్యుత్‌ను ప్రభుత్వ రంగం లోనే కాపాడుకోవడం కోసం పోరాడినప్పుడే విద్యుత్ అమరవీరులకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుంది. కేంద్ర ప్రభుత్వం తన విధానా లను మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో మరింత విస్తృతమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తాం" అని వారు హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొట్ల చక్రపాణి, జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, కాడబోయిన లింగయ్య, నాయకులు మంద మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# జిఎం రాధాకృష్ణకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన మహిళలు

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగినాయి. జీఎం కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరూ ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను పురస్కరించుకుని జీఎం కు రాఖీ కట్టడం ఆనందంగా ఉందని మహిళా ఉద్యోగులు తెలిపారు.

ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, ఏరియాలోని జిఎం ఆఫీస్ గనులలో డిపార్ట్మెంట్ లలో పనిచేస్తున్న మహిళలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.. మహిళా ఉద్యోగులు తనపై చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. సోదర భావంతో



మందమర్రి ఏరియాలోని గనులలో డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగుల సంక్షేమానికి, భద్రతకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఈ వేడుకతో కార్యాలయంలో సోదరభావం, ఆత్మీయత వెల్లివిరిసిందని జిఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం కార్యాలయం లోని మహిళా సిబ్బందిలందరూ పాల్గొన్నారు.

### మంగళ తోరణం

అంతులేని ఆనందానికి సంకేతం
అక్కా! చెల్లీ! అంటూ మనసారా పలకడం
ఇంటికి మంగళ తోరణం
చైతన్యాన్ని కలిగించే ప్రేమసుధారసం

అన్నా! తమ్మీ! పిలుపు
సంతోషానికి మేలుకొలుపు
చిలక పలుకుల మాట ముచ్చట్లు
చిగురు మావితిని కూసే కోకిల పాటలు

సోదరులంటే
రక్తసంబంధీకులే కాదు
వరుసకు పిలిచినా
ఆప్యాయంగా రాఖీ కట్టే
ఆత్మీయ లతల పందిర్లు సిస్టర్లు
భారతీయ సంస్కృతికి ఆడవాళ్లు

బాధల బండరాళ్లను కరిగిస్తూ
బాధ్యతల గంపలను ఎత్తుకుంటూ
సోదరీమణుల కన్నీళ్లను
కొలుకు దాటకుండా
కంటికి రెప్పలా కాపాడే వాళ్లే
అసలు సిసలైన అన్నదమ్ములు

రూపంలేని పగలకో పట్టింపులకో
ప్రాణం లేని పైసలకో
దూరమైన వాళ్ళు
వడగండ్ల వాన లాంటి
పాత పగల్ని మరిచిపోయి
పాలు నీళ్లలా కలిసిపోయి
అనురాగ వర్షాన్ని
కురిపించుకునే సమయం
రాఖీ పండుగ శుభదినం.

(రాఖీ పండుగ సందర్భంగా)
ఎర్రోజు వేంకటేశ్వర్లు, కరీంనగర్.

# దేవుడిని చూద్దాం.. రండి



మనుషులుగా మనమందరం భగవంతుడి బిడ్డలం. దేవతల అనుగ్రహంతోనే మన జీవితాల్ని సార్థకం చేసుకునే ప్రయత్నం చేస్తుంటాం. ఈ క్రమంలో ఎవరి ఇష్టదైవాలు కొలువైన ఆలయాలకు వారు వెళ్లటం, అర్చనలు చేయించుకోవటం, దేవతలను ప్రార్థించటం సర్వసాధారణంగా జరుగుతుంది. కొలిచే దేవత ఎవరైనప్పటికీ ఆలయ సందర్శన మనందరి జీవితాల్లో ఓ భాగం. గుడికి వెళ్లటం ద్వారా మనకు మానసిక ప్రశాంతత లభిస్తుంది. కొండంత అండ మన చెంతనే ఉందన్న ధైర్యం కలుగుతుంది. ఇక అంతా మంచే జరుగుతుందన్న భరోసా లభిస్తుంది. ఇదంతా జరగటం వెనుక ఎన్నో ఆధ్యాత్మిక రహస్యాలు దాగున్నాయి.

ఆగమశాస్త్రాలతోపాటు పురాణాలు, శాస్త్రాలు సందర్భానుసారంగా ఆలయాలను సందర్శించుకునే విధానాన్ని, అనుసరించవలసిన నియమాలను పేర్కొంటున్నాయి. వీటన్నిటిని అవగాహన చేసుకోవాలి. మనం గుడికి వెళ్లకపోతే దేవుడు కోపిస్తాడని అనుకోవాల్సిన అవసరం లేదు. గుడికి వెళ్లకపోతే మంచి జరగదనో, శాపం తగులుతుందనే భయంతోనో ఆలయాన్ని సందర్శించాల్సిన పని లేదు. చెయ్యాల్సిందంతా విధివిధానంగా, త్రికరణశుద్ధిగా చేసి మనం ఆలయానికి వెళ్లామా లేదా? స్వామిని దర్శించుకున్నామా లేదా? అని మాత్రమే ఆత్మపరిశీలన చేసుకోవాలి. అప్పుడు స్వామి తప్పకుండా మన గోడు వింటాడు. మనల్ని కరుణిస్తాడు. బాధలు తీరుస్తాడు.

ఆలయానికి ఎందుకు వెళ్లాలి?: ఆలయానికి వెళ్లడమంటే దేవుడిని భౌతికనేత్రాలతో చూడటం, మొక్కులు చెల్లించుకోవటం, అర్చనలు చేయించుకోవటం, తీర్థప్రసాదాలు స్వీకరించటం, మనకు అంతా మంచే జరగాలని కోరుకోవటం%ౄ% ఇవి మాత్రమే కాదు. ఇవన్నీ మనం పాటించే కొన్ని ఆచారాలు, సంప్రదాయాలు, విధివిధానాల్లో భాగం మాత్రమే. దైవదర్శనం కోసం మనం ఏర్పాటుచేసుకున్న వ్యవస్థలో ఇవన్నీ అంతర్లీనంగా సాగుతాయి. వీటన్నిటి వెనుకా దాగి ఉన్న పరమార్థాన్ని తెలుసుకుని దైవదర్శనం చేసుకోవాలి. అప్పుడే ఆలయానికి వెళ్లిన అసలైన పరమార్థం సిద్ధిస్తుంది. ఇదంతా జరగటం కోసమే ఆలయానికి వెళ్లాలే కానీ మన కోరికల చిట్టా భగవంతుడి ముందు విప్పటానికి కాదు. కష్టాలు చెప్పుకొని కోర్కెలు విన్నవించుకోవటానికి కానప్పుడు గుడికి ఎందుకు వెళ్లాలనే ప్రశ్న కలుగుతుంది.

భగవంతుడికి మన కష్టాలు చెప్పుకోకూడదా? మొక్కుకోవటం తప్పవుతుందా? అంటే%ౄ% అవి ఎంతమాత్రం తప్పు కానే కాదు. కానీ, కేవలం మనకేదో మంచి జరిగితే నీకిది చేస్తానంటూ భగవంతుడితో బేరసారాలాడటం మాత్రం తప్పు. మనకు మంచి జరగాలని, అందుకు భగవంతుడి ఆశీస్సులు ఉండాలని తప్పనిసరిగా కోరుకోవాలి. మన ప్రారబ్ధకర్మల నుంచి విముక్తి కలిగించమని స్వామిని అనేకవిధాలుగా అర్థించాలి కూడా. అయితే ఇవి భక్తినివేదన తీరులో ఉండాలి. అంతేకానీ బేరసారాల మాదిరిగా నాకిదైతే నీకిది అన్నట్టుగా ఉండకూడదు.

ఆలయాలు అనంతమైన శక్తికి కేంద్రాలు. భక్తుడిని భగవంతుడి సన్నిధికి చేర్చే వారధి దేవాలయం. గుడి సందర్శన మనలో చైతన్యాన్ని నింపాలి. దైవికమైన భావనలు మనలో మరింతగా పెరగాలి. ధర్మబుద్ధి ద్విగుణీకృతం కావాలి. ఆలయ సందర్శన మనకు లౌకిక పరిధులు దాటి అలౌకికమైన ఆనందాన్ని కలుగజేయాలి. మనలో సానుకూల శక్తుల్ని మరింతగా వృద్ధి చెందించాలి. మనిషి మనీషిగా మారేందుకు బీజం పడాలి. ఇవన్నీ సాకారం కావటానికే ఆలయానికి వెళ్లాలి. స్వామిని దర్శించుకోవాలి. అభిషేకించాలి. అర్చించాలి. ఇదంతా జరగాలంటే ఆలయ సందర్శనలోని అసలైన ఆశయాన్ని గుర్తించాలి. అందుకు సంబంధించిన విధివిధానాలను పూర్తిగా పాటించాలి.

గుడికి వెళ్లేముందుగా: ఏదైనా గుడికి వెళ్లాలని అనుకున్నప్పుడు ముందుగా కొన్ని నియమాలను తప్పనిసరిగా పాటించాలి. ఆలయ సందర్శన హడావుడి వ్యవహారం కాకూడదు. ఇంట్లో వారు వెళు _న్నారు కాబట్టి మొహమాటానికి, ఇక తప్పదు అన్నట్టు వెళ్లకూడదు. ఆలయ సందర్శన కూడా ఓ యజ్ఞం. గుడికి వెళ్తున్నామంటే ఓ యజ్ఞాన్ని ప్రారంభిస్తున్నట్లే లెక్క. యజ్ఞదీక్ష తీసుకున్న వ్యక్తి ఎంతటి నియమనిష్ఠలతో ఉంటాడో ఆలయ సందర్శనకు సంకల్పించుకున్న వ్యక్తి అంతే నియమాలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో ఉండాలి. పరమపవిత్రమైన ఓ కార్యానికి పూనుకొన్న వ్యక్తి ఎంతటి సహృదయంతో, ఎటువంటి వికారాలు లేకుండా ఉంటాడో ఆలయానికి వెళ్లాలనుకున్న వ్యక్తి కూడా అదేవిధంగా ఉండాలి. అప్పుడే దేవాలయాన్ని సందర్శించుకున్న పరమార్థం సిద్ధిస్తుంది. భగవంతుడితో భక్తుడికి అనుబంధం ఏర్పడుతుంది. ఆధునిక పరిభాషలో చెప్పాలంటే ఆలయం ఓ అయస్కాంతక్షేత్రం. ఆ క్షేత్రంలోకి ప్రవేశించటానికి మనకు కొంత శక్తి అవసరమవుతుంది. ఈ శక్తి పాటించే నియమాల ద్వారా మనకు కలుగుతుంది. అయస్కాంతం ఇనుమును మాత్రమే ఆకర్షిస్తుంది. ఇనుము దృఢత్వానికి సంకేతం. భక్తుడు కూడా అంత దృఢమైన మనసుతో ఉండాలి. అప్పుడే భగవచ్ఛక్తి మనల్ని తనవైపు తిప్పుకొంటుంది.

తొలి సోపానం.. శుచిత్వం: ఆలయానికి వెళ్లాలని నిశ్చయించుకున్న వ్యక్తి పూర్తి శుచిగా ఉండాలి. శుచిత్వం అంటే ఆంతరంగికంగానూ, బాహ్యంగానూ రెండు విధాలుగా శుభ్రంగా ఉండాలి. పరిశుభ్రమైన మనసు, శరీరం అద్భుతాలను చేస్తాయి. ఆ విషయాన్ని గుర్తించిన సనాతన భారతీయ సంప్రదాయం శుభ్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తూ వచ్చింది. అసూయ, ఆందోళన, అనుమానం, అసహనం, ఈర్ష్య, ద్వేషం, కోపం మొదలైన అవగుణాలు లేని మనసు ఎంతో స్వచ్ఛంగా, నిర్మలంగా ఉంటుంది. దీన్నే మానసిక శౌచం అంటారు. స్వచ్ఛమైన మనసుతో చేసే పూజ, ధ్యానం, తపం ఎంత చిన్నవైనా అనంతమైన ప్రభావాన్ని కలిగిస్తాయి. అందుకే యోగి వేమన 'చిత్తశుద్ధి లేని శివపూజలేలరా?' అంటారు. అలాగే మలినాలేవీ శరీరానికి అంటకుండా ఉండేలా స్నానాది విధులు చెయ్యటాన్ని బాహ్యశౌచం అంటారు. భౌతికమైన శుభ్రత మానసిక ఉన్నతికి పునాదిగా నిలుస్తుంది. శారీరకంగా, ఆంతరంగికంగా ఉండే పరిశుభ్రత మనిషికి ఏకాగ్రతను ఇస్తుంది. అతడిని లక్ష్యసాధన వైపు నడిపిస్తుంది.

అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాం గతోపి వా
యస్మరేత్పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిః ?

నిత్యవిధుల్లో పూజా కార్యక్రమాలన్నీ ఈ శ్లోక పఠనంతోనే ప్రారంభమవుతాయి. భగవంతుడి అనుగ్రహం పొందాలంటే బాహ్య, అంతరంగ శౌచాలు తప్పనిసరి. పుండరీకాక్షుడి (విష్ణుమూర్తి) స్మరణం వల్ల శుచిత్వం వస్తుందని చెబుతుందీ శ్లోకం. బలం, ఆయుష్షు, ఆరోగ్యం, సంతోషం, ఆరోగ్యవంతమైన మనసు%ౄ% ఇవన్నీ శుభ్రత వల్లనే లభిస్తాయని శాస్త్రాలు ఘంటాపథంగా చెబుతున్నాయి. శుభ్రత లేని చోట పరమాత్మ ఉండడు. స్నానం చేసి, పరిశుభ్రమైన వస్త్రాలు ధరించి ప్రార్థన, ధ్యానం లేదా ఆలయ సందర్శన ప్రారంభించాలి. ఇది ఆధ్యాత్మిక సాధనలో తొలిమెట్టు. శాస్త్రగ్రంథాలు కూడా 'శుచిత్వం మాతరూపేణ' అని చెబుతాయి. శుచిత్వం మనకు తల్లివంటిది. తల్లి ఏవిధంగా బిడ్డకు సదా రక్షగా ఉంటుందో, అదేవిధంగా శౌచం కూడా మనల్ని రక్షిస్తుందని భావం.


సంప్రదాయ వస్త్రధారణ: ఆలయానికి వెళ్లాలని నిశ్చయించుకున్న తర్వాత పాటించాల్సిన తొలి నియమం శిరస్నానం చెయ్యటం. దీని ద్వారా శారీరక శుభ్రత సాధించాలి. ఆ తర్వాత శుభ్రమైన పొడివస్త్రాలు మాత్రమే ధరించాలి. గతంలో ఉపయోగించి, ఉతక్కుండా పక్కనపెట్టిన వస్త్రాలు ధరించి ఆలయానికి వెళ్లకూడదు. స్త్రీ పురుషులిద్దరూ శక్తిని బట్టి అవకాశం ఉన్నంతవరకు పట్టువస్త్రాలు, లేదంటే శుభ్రమైన సంప్రదాయ వస్త్రాలు మాత్రమే ధరించాలి. ఇందులో ఎటువంటి మినహాయింపు లేదు.

సంప్రదాయ వస్త్రాలు ధరించటం అర్థం లేని నియమం కాదు. నేటితరం అర్థం చేసుకోలేనంత విజ్ఞానం అందులో ఉంది. సంప్రదాయ వస్త్రధారణ మన మనసును పట్టి ఉంచే కళ్లెంలాగా పనిచేస్తుంది. మనం ధరించే వస్త్రాలు, వాటి రంగు మన మనసు మీద తప్పనిసరిగా ప్రభావం చూపిస్తాయి. ఆధునికత పేరుతో చిత్రవిచిత్రంగా ఉండే వస్త్రాలు ధరిస్తే వాటి ప్రభావం మనసు మీద పడి, మన ప్రవర్తన కూడా విచిత్రంగా ఉంటుంది. మనసు దేనిమీదా స్థిరంగా లగ్నం కాదు. అంతిమంగా భగవంతుడి మీద కూడా మన దృష్టి నిలవదు. ఇటువంటి వస్త్రాలతో గుడికి వచ్చారంటూ చుట్టుపక్కల వారు మనల్ని అదోరకంగా చూస్తారు. ఇది కూడా మన బుద్ధిని ప్రభావితం చేస్తుంది. అధికమైన ధర పెట్టి కొన్న వస్త్రాలు మన పటాటోపాన్ని ప్రకటించి, అహంభావాన్ని పెంచుతాయి. మన ఆలోచనంతా మన వస్త్రాలు, అందమైన అలంకరణ చూసి ఇతరులు ఏమనుకుంటున్నారో అనే భావనతో నిండిపోతుంది. భగవంతుడి సన్నిధిలో ఎటువంటి అహంకార మమకారాలు, వికారాలు పనికిరావు. మన దర్పం, ఆడంబరం స్వామిని మనకు దూరం చేస్తాయి. సర్వసాధారణంగా సంప్రదాయ వస్త్రాలు తెలుపురంగులో ఉంటాయి. తెలుపు స్వచ్ఛతకు చిహ్నం. వస్త్రాలు ఎంత స్వచ్ఛంగా ఉన్నాయో మన మనసు కూడా అంతే స్వచ్ఛంగా ఉండాలన్న సందేశం ఇందులో దాగుంది. తెలుపురంగు మన బుద్ధిలో ఉండే ప్రకోపాల్ని నియంత్రిస్తుంది. నియంత్రిత బుద్ధి భగవంతుడి మీద మాత్రమే లగ్నమవుతుంది. తద్వారా భగవంతుడి అనుగ్రహానికి చేరువయ్యేందుకు మార్గం సుగమం అవుతుంది. వస్త్రాల తర్వాతి అంశం అలంకరణ. దేవాలయానికి వెళ్లేటప్పుడు విపరీతమైన అలంకరణ పనికిరాదు. మనం వెళ్లేది భగవంతుడి ముందు మోకరిల్లటానికే గానీ సౌందర్యాన్ని ప్రదర్శించటానికి కాదనే విషయాన్ని గుర్తించాలి. సంప్రదాయ వస్త్రాలు ధరించిన తర్వాత స్త్రీ పురుషులిద్దరూ తిలకధారణ తప్పనిసరిగా చెయ్యాలి. తిలకం లేని నొసటితో దైవదర్శనం చెయ్యకూడదు. సంప్రదాయ భేదాలను బట్టి తిలకం, విభూది, తిరునామం%ౄ% ఏదైనా ధరించవచ్చు. తిలకం లేదా కుంకుమ ధారణ చెయ్యటానికి అర్హత లేనివారు విభూది / గంగసింధూరం ధరించాలి. ఏదోఒక తిలకం లేనిదే దైవదర్శనానికి అర్హత కలగదు.

ఆడంబర ప్రదర్శన వద్దు: కుటుంబసభ్యులు లేదా మిత్రులు, బంధువులతో కలిసి ఆలయానికి వెళ్లటం చాలా మంచిది. అయితే ఈ సందర్భంలో మనం ఆడంబరం ప్రదర్శించటం మాత్రం తగదు. ఇటీవలి కాలంలో ఆలయానికి వెళ్లటం కూడా మన హోదాను ప్రదర్శించే చిహ్నంగా మారింది. ఇది పూర్తిగా తగని పని. అత్యంత వినయంగా దైవదర్శన చేసుకోవాలి. స్వామి కోవెల ప్రాంగణంలో ప్రవేశించగానే ఆ స్వామి తప్ప మన వ్యక్తిగత స్థాయి మర్చిపోవాలి. మనసా, వాచా, కర్మణా దైవానికి మనల్ని మనం సమర్పించుకోవాలి. మనలోని అహంకారాన్ని అణచుకుని, స్వామికి శరణాగతి కావటమే దైవదర్శనం అంతరార్థం.

సమర్పణ భావమే ముఖ్యం: పూజాసామగ్రి ఏర్పాటులో ఎలాంటి లోపం చెయ్యకూడదు. అలాగని ఆర్భాటాలు చెయ్యాల్సిన పని కూడా లేదు. మన శక్తి లోపం లేకుండా దైవానికి ఏ వస్తువులు సమర్పించగలమో ఆ వస్తువులన్నిటినీ సిద్ధం చేసుకోవాలి. దైవానికి సమర్పణ చేస్తున్నామనే భావనతో పూజాద్రవ్యాలను ఏర్పాటుచేసుకోవాలి. అటువంటి ద్రవ్యాలతో చేసిన అర్చన మాత్రమే భగవంతుడికి ప్రీతిపాత్రమవుతుంది.

# అమృత ఫలం.. ఐస్ ఆపిల్!



తాటి ముంజలు.. ఎండకాలంలో మాత్రమే లభించే అమృత ఫలాలు. చూసేందుకు తెల్లని మంచు ముద్దలా నోట్లో వేసుకుంటే కరిగిపోయే వీటిని 'ఐస్ యాపిల్' అని పిలుస్తారు. ఎన్నో పోషకాలు, విటమిన్లతో నిండిన ఈ పండ్లు ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు అందిస్తాయి. తాటి ముంజల్లో యాంటి ఇన్ఫ్లమేటరీ,యాంటిబ్యాక్టీరియల్, యాంటి క్యాన్సర్, యాంటి డయాబెటిక్ లక్షణాలుఅధికం. ఇవి..వివిధ వ్యాధులను దరిచేరనీయకుండా.. మన ఆరోగ్యానికి భరోసా కల్పిస్తాయి. తాటిముంజల్లో నీటి శాతం ఎక్కువ. కాబట్టి, వేసవిలో డీహైడ్రేషన్‌ను సమర్థంగా నివారిస్తాయి. వడదెబ్బకు గురైనవారికి తక్షణ ఉపశమనం అందిస్తాయి. శరీరానికి కావాల్సిన మినరల్స్, చక్కెర పదార్థాలను సమతుల్యం చేస్తాయి. శరీరాన్ని చల్లబరచడంతోపాటు రోగ నిరోధక శక్తిని పెంచడంలోనూ సహాయపడతాయి. ఇందులో అధికంగా లభించే ఫైబర్.. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఇక తక్కువ కేలరీలతో కూడిన తాటిముంజలు బరువు తగ్గడంలోనూ సాయపడతాయి. ముంజల్లో లభించే యాంటి ఆక్సిడెంట్లు.. చర్మ ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. ఫైటోకెమికల్స్, ఆంథోసయనిన్ లాంటివి శరీరంలో వివిధ రకాల ట్యూమర్స్, బ్రెస్ట్ క్యాన్సర్ కణాలను అభివృద్ధి చేస్తాయి. వీటిని తాటి ముంజలు నిర్మూలిస్తాయని పలు పరిశోధనల్లో తేలింది. అందుకే, ఐస్ యాపిల్స్‌ను రెగ్యులర్‌గా తినేవారు.. వివిధ క్యాన్సర్ల బారిన పడకుండా ఉంటారని పరిశోధకులు చెబుతున్నారు. ఇక ఇందులోని పొటాషియం.. కాలేయ సంబంధ వ్యాధులను తగ్గిస్తుంది. ఇక చాలామంది గర్భిణులు మలబద్ధకం, అసిడిటీ సమస్యతో బాధపడుతుంటారు. అలాంటివాళ్లు తాటిముంజలను తీసుకుంటే.. వారి జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. అసిడిటీ, మలబద్ధకం తగ్గుముఖం పడతాయి. ఎండల్లో తిరగడం వల్ల ముఖంపై వచ్చే చిన్నచిన్న మొటిమల్లాంటి పొక్కులను తాటి ముంజలు సమర్థంగా అడ్డుకుంటాయి. అయితే, కొందరు ముంజలపై గోధుమ రంగులో ఉండే పొట్టును తీసేసి.. కేవలం తెల్లటి పదార్థాన్ని మాత్రమే తింటారు. కానీ, ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోషకాలుంటాయని, అది ఆరోగ్యానికి మరింత మంచిదంటున్నారు నిపుణులు.

# ఈ పొరబాట్లు చేయకండి..



చాలా మందికి టీ అనేది కేవలం ఒక పానీయం కాదు, ఒక అనుభూతి. రోజూ ఎంతో ఆసక్తిగా తాగే ఈ టీలో చేసే కొన్ని సాధారణ తప్పులు మన ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతాయి. టీని సరిగ్గా తాగకపోవడం శరీరానికి హానికరం. టీని తరచుగా తాగడం వల్ల, ఖాళీ కడుపుతో తాగడం వల్ల, లేదా ఎక్కువ టీ ఆకులను జోడించడం వల్ల టీ తాగే అలవాటు క్రమంగా శరీరానికి హాని కలిగిస్తుంది. టీ తాగేటప్పుడు ఈ తప్పులు అసలు చేయొద్దని నిపుణులు చెబుతున్నారు.

ఖాళీ కడుపుతో టీ తాగడం : కొంతమంది ఉదయం నిద్రలేచిన వెంటనే టీ తాగుతారు.. ఇది హానికరం. ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల అసిడిటీ సమస్యలు వస్తాయి. ఇది గ్యాస్, బర్నింగ్ సెన్సేషన్, మలబద్ధకం వంటి సమస్యలను కలిగిస్తుంది. కనుక టీ తాగే ముందు గోరువెచ్చని నీరు తాగాలి.

ఎక్కువ సార్లు : టీ ప్రియులు రోజుకు 4, 5 సార్లు లేదా అంతకంటే ఎక్కువ సార్లు టీ తాగుతారు. ఇలా చేయడం వల్ల శరీరంలో కెఫిన్ పరిమాణం పెరుగు తుంది. దీని వలన నిద్ర లేకపోవడం, భయం, అలసట కలుగుతుంది. అందువల్ల రోజుకు 2 కప్పుల కంటే ఎక్కువ తాగకూడదు. రాత్రి కూడా ఆలస్యంగా టీ తాగకూడదు.

ఘాటైన రుచి : ఘాటైన లేదా బాగా మరిగించిన టీని కొంతమంది ఇష్టపడతారు. ఇలా చేయడం వల్ల టానిన్, కెఫిన్ స్థాయిలు పెరుగుతాయి. ఇవి జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తాయి. కాబట్టి టీని ఎక్కువగా మరిగించి.. చాలా చిక్కగా చేయకూడదు.

భోజనం తిన్న వెంటనే : భోజనం చేసిన వెంటనే కొంతమందికి టీ తాగే అలవాటు ఉంటుంది. ఇది ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదు. భోజనం చేసిన వెంటనే టీ తాగడం వల్ల ఆహారంలో ఉండే ఐరన్, పోషకాల శోషణ తగ్గుతుంది. టీ తాగాలనుకుంటే భోజనం చేసిన తర్వాత 30-45 నిమిషాల తర్వాత మాత్రమే తాగాలి.

తీపి టీ : ఎక్కువ చక్కెర జోడించిన తీపి టీ కొంతమంది ఇష్టపడతారు. దీంతో టీలో అవసరమైన దానికంటే ఎక్కువ చక్కెరను కలుపుకుంటారు. అయితే అతిగా తీపి టీ తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి, ఊబకాయం, మధుమేహం సమస్యలు వస్తాయి. వీలైతే టీలో చక్కెరను తగ్గించాలి లేదా బెల్లంని ఉపయోగించాలి.

# నోటి దుర్వాసనకు గ్లిజరిన్‌తో చెక్

కన్నీళ్లు కార్చడం కోసం నటులు గ్లిజరిన్ ఉపయోగిస్తారని తెలిసిందే. అదే గ్లిజరిన్ నవ్వులు కూడా తెప్పిస్తుందని తెలుసా? చాలామంది నవ్వలేక ఏడుస్తారు. నవ్వితే నోటి దుర్వాసనతో ఎదుటివాళ్లు ఏమనుకుంటారోనని నవ్వలేరు. నవ్వు ఆపుకోలేక నవ్వితే ఎదుటివాళ్లు నవ్వారని ఏడుస్తారు. ఇలాంటి సంకట స్థితిలో ఆ దుర్వాసనకు విరుగుడు గ్లిజరిన్. నోటి దుర్వాసనతో దీర్ఘకాలంగా బాధపడుతున్న వారికే కాదు వెల్లుల్లి, ఉల్లి తిన్నతర్వాత కూడా నోటి దుర్వాసన వస్తుంది. %ఈ రెండు రకాల దుర్వాసనలకు గ్లిజరిన్ చెక్ పెట్టేస్తుంది. గోరువెచ్చని నీటిలో గ్లిజరిన్ (గ్లిజరాల్) కలిపి కాసేపు పుక్కిలిస్తే దుర్వాసన మాయమైపోతుందట. ఉల్లి, వెల్లుల్లిలో గంధకం (సల్ఫర్) సమ్మేళనాలు ఉంటాయి. ఈ సమ్మేళనాలు అమైనో ఆమ్లాలు, ఇతర ఆమ్లాలుగా మారతాయి. నోటి దుర్వాసన రావడానికి కారణం ఇవే. గ్లిజరిన్‌తో నోటిని తడపడం వల్ల నోట్లో బ్యాక్టీరియా పెరుగుదల ఆగిపోతుంది. చిగుళ్ల ఆరోగ్యం మెరుగవుతుంది. చిగుళ్ల సమస్యలు, నోటి దుర్వాసన ఉంటే గ్లిజరిన్‌తో చేసిన మౌత్‌వాష్‌లు, టూత్‌పేస్టులు కూడా మార్కెట్లో ఉన్నాయి. అయితే, నోటి దుర్వాసన పోగొట్టే ప్రయత్నంలో గ్లిజరిన్ గొంతులోకి పోకుండా చూసుకోవాలి. లేదంటే వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి, గొంతులో మంట వంటి సమస్యలు వస్తాయి.



# ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా



ర్షాల్లో తేమ, నీటి కాలుష్యం వల్ల బ్యాక్టీరియా, కీటకాలు తయారవుతాయి. దీంతో అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. దగ్గు, జలుబు, ఫ్లూ వంటి వైరల్ ఇన్‌ఫెక్షన్లు కూడా తలెత్తుతాయి. వీటి బారిన పడకుండా ఇంట్లోనే చిన్న చిట్కాలతో బయటపడవచ్చు. అవేంటో చూద్దాం.

తులసి : తులసిలో యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి. ఇది ఇన్ఫెక్షన్ల నుండి కాపాడుతుంది. తులసి ఆకులను తినడం కానీ.. తులసి టీని తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అంతేకాకుండా శ్వాసకోశ సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. ఇంకా ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుంది.

అల్లం : అల్లంలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లేమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి జలుబు, దగ్గు, గొంతు నొప్పి నుండి ఉపశమనాన్ని అందిస్తాయి. అల్లం టీ తీసుకోవడం లేదా ఆహారంలో అల్లం భాగం చేసుకోవడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది.

వెల్లుల్లి : వెల్లుల్లిలో యాంటీమైక్రోబయల్, రోగనిరోధక శక్తిని పెంచే అల్లిసిన్లో సమృద్ధిగా ఉంటుంది. పచ్చి వెల్లుల్లిని తీసుకోవడం వంటలో భాగం చేసుకోవడం వల్ల ఇన్ఫెక్షన్‌లను నివారించవచ్చు. వెల్లుల్లితో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించవచ్చు. దీంతో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

వేప : వేపలో యాంటీమైక్రోబయల్, యాంటీవైరల్ లక్షణాలు ఉంటాయి. వేప ఆకులు లేదా వేప ఆధారిత ఉత్పత్తులను తీసుకోవడం వల్ల రక్తాన్ని శుద్ధి చేస్తుంది. అలాగే మలేరియా, డెంగ్యూ, ఫ్లూ వంటి వైరల్ ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా ఉండవచ్చు.

# ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి రాఖీ కట్టిన ఎంపీ కావ్య



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

రాఖీ పౌర్ణమి సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య రాఖీ కట్టారు. ఈ సందర్భంగా అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను పురస్కరించు కుని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి, ఎంపీ కావ్య రాఖీ కట్టి,వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు పరస్పరం రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసు కున్నారు.

# విద్యుత్ సంస్కరణల పేరిట దోపిడీకి కేంద్రం కుట్ర..

## విద్యుత్ అమరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి..

## సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

విద్యుత్ సంస్కరణల పేరిట కార్పొరేట్ వర్గాలకు దోచిపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్ర వారం విద్యుత్ పోరాట అమర వీరుల సంస్మరణ దినం కార్యక్ర మాన్ని హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ కార్యాల యంలో ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా విద్యుత్ పోరాట అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పిం చారు. అనంతరం సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 2023లో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరిట కొత్త చట్టం తీసుకువచ్చిందని, రైతుల మోటార్లకు మీటర్లు బిగించి రైతులను దోపిడీ చేయాలని చూస్తున్నదని అన్నారు. విద్యుత్ ను ప్రైవేటు పరం చేసి రైతాంగంతో పాటు అన్ని వర్గాల ప్రజలపై పెనుభారం మోపేలా చూస్తున్నారని అన్నారు.

విద్యుత్ ను కూడా ఆదానీ, అంబానీలకు కట్టబెట్టేందుకే రాష్ట్ర జాబితాలో ఉన్న విద్యుత్ పై కేంద్రం పెత్తనం చెలాయిస్తున్నదని అన్నారు. 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ పోరాట అమరుల స్ఫూర్తితో కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

నాటి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, పోలీసు నిర్బంధాన్ని ధిక్కరించి ప్రజల హక్కుల కోసం అమరులైన యోధుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాటమే అమరులకు అర్పించే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతితో పాటు జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకు లు ఎన్. అశోక్ స్టాలిన్, ఏదునూరి వెంకట్రాజం, కొట్టెపాక రవి, మునిగాల బిక్షపతి, వేల్పుల సారంగపాణి, కండె నర్సయ్య, ఆలకుంట్ల యాకయ్య,చిలుకల బాబు, వెంకటేష్, ఉస్మాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చౌక్‌లో రాకెట్ల సందడి రాకెట్లుకుంటున్న మహిళలు..





టి సత్యనారాయణ గౌడ్. ప్రత్యేక సాక్షి రిపోర్టర్ మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని రాఖీ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ఉదయం నుంచే అంబేద్కర్ చౌక్ లో శ్రీపాద చౌక్ మొదలుకొని అటు బస్టాండ్ వరకు. ఇటు గాంధీ చౌక్ వరకు. తోపుడుబండ్లపై రకరకాల రంగురంగుల రాకెట్లు పెట్టి. అమ్ముతున్న స్థానిక వ్యాపారులు. మంథని పరిషాప్రాంత మహిళలుం పెద్ద ఎత్తున వచ్చి రాకెట్లు అటు స్వీటు డబ్బాలు తీసుకుంటున్న మహిళలు. మొత్తం ఈరోజు అయితే మంథని సందేసందడిగా భారీ జనాలతో అంబేద్కర్ గాంధీ చౌక్ లో మహిళా చిన్నలు పెద్దలతో కిటకిటలాడింది..

**మంథనిలో బస్సుల కోసం పోటీ పడుతున్న మహిళలు..**

పెద్దపల్లి జిల్లా మంథని ఆర్టీసీ బస్టాండ్ లో శుక్రవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా రక్షబంధన్ కట్టేవారు కట్టి వెళ్ళిపోతున్న వారు. మహాలక్ష్మి పథకం బస్సు ఫ్రీ కావడంతో. మహిళలు ఎక్కడ కూడా ఆటోలు కానీ ఏ ప్రైవేట్ వెహికల్ ను కానీ సంప్రదించకుండా . నేరుగా బస్టాండ్కు రావడంతో. ఎన్ని బస్సులు వచ్చినా అన్ని బస్సులు హౌస్ ఫుల్ కలెక్షన్ నీళ్ల అన్నట్టు బస్సులన్నీ నిండుగా వెళ్తున్న సందర్భం. మంథని ఆర్టీసీ బస్టాండ్ లో కనిపించింది.

# అన్నా చెల్లెల బంధానికి ప్రతీక రాఖీ..

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

అన్నా చెల్లెల అనుబంధానికి రాఖీ ప్రతీకగా నిలుస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రాఖీ పండుగను పురస్కరించుకుని శుక్రవారం మంథనిలోని రాజగృహాలో రక్షా బంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సోదరీమణులు శంకరమ్మ, శశికళ లు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా రాఖీ పండుగకు ఒక ప్రత్యేకత ఉందని, అక్కకు, చెల్లెకు ప్రాణం పోయేవరకు తోడుగా ఉంటానని భరోసా కల్పించేలా రాఖీ కడుతారని ఆయన తెలిపారు. రాఖీ పండుగతో సోదరబావం పెంపొందుతుందని, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు రాఖీ పండుగను ఎంతో ఆనందంగా జరుపుకుంటారని అన్నారు. నాకు నీవు రక్షా...నేను నీకు రక్షా అంటూ ఆప్యాయతను చాటుతూ అన్నయ్యకు చెల్లెల్లు, తమ్ముళ్లకు అక్కలు రాఖీలు కడుతారని ఆయన వివరించారు.



అనంతరం పలువురు మహిళలు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌కు రాఖీలు కట్టారు. అలాగే మంథని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పుట్ట శైలజ పలువురు ముస్లిం, మైనార్టీ నాయకులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంథని నియోజకవర్గ ప్రజలకు, సోదరీమణులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రావణ జంధ్యాల పౌర్ణమి రాఖీ బంధన్ సందర్భంగా

## మహా గాయత్రి వరుణ గాయత్రి యజ్ఞం..






ప్రత్యక్ష సాక్షి జగిత్యాల

ప్రపంచ శాంతి కొరకు గాయత్రి జ్ఞాన మందిర్ జగిత్యాలలో ప్రతి పౌర్ణమి, అమావాస్య సందర్భంగా నిర్వహించబడుతున్న గాయత్రి యజ్ఞం మరియు జంధ్యాల పౌర్ణమి సంద ర్భంగా శుక్రవారం గాయత్రీ పరివార్ సభ్యులు భక్తులు జంధ్యాలను మార్చుకొని కొత్త జంధ్యాలను వేసుకు న్నారు. ఈ కార్యక్రమాన్ని కొమురవెల్లి లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో కనపర్తి నాగ భూషణం నిర్వహించారు. మంచి గంగారాం, పోచమ్మల సంపత్ సహాయకులుగా నిర్వహించారు. మండలోజు భాస్కర్, గడ్డమీది గంగాధర్, లంబ తిరుపతి, కనికరం లచ్చన్న, గణపతి నాగ భూషణం దంపతులు, చలిగాలి శంకర్ దంపతులు, కొమురవెల్లి లక్ష్మి, గంగ లక్ష్మి, రమ, వడ్లూరి లక్ష్మీనారాయణ భక్తులు విచ్చేసి కార్యక్రమం విజయవంతం గావించారు. తదుపరి అన్నప్రసాద వితరణ జరిగినదని అధ్యక్షులు కొమురవెల్లి లక్ష్మీనారాయణ తెలియజేశారు.

# మంథనిలో ఘనంగా నూతన యజ్ఞోపవీత ధారణ కార్యక్రమం..


లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని పట్టణంలోని అన్ని వాడల్లోని దేవాలయాల్లో శుక్రవారం నూతన యజ్ఞోపవిత్రధారణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తమ్మి చెరువుకట్ట వీధిలో గల శ్రీ హనుమాన్ దేవాలయం లో వేద పండితులు అవధానుల పురుషోత్తం శర్మ, కిషోర్ శర్మ లు హోమగుండం ఏర్పాటుచేసి వేదమంత్రాలతో బ్రాహ్మణులచే నూతన యజ్ఞోపవీతము వేయించారు. ఉపవీతాలు యజ్ఞోపవీతాలు దారం పోగులచే మూడు వరసలుగా చేసి బ్రహ్మముడితో చేయబడినది (జంధ్యము) యజ్ఞోపవీతం. హిందువులు దారపు పోగులనే ధర్మం కోసం అన్ని కార్యక్రమాల్లోనూ ఉపయోగిస్తారు. స్త్రీలు వ్రత తోరణాలు, మంగళసూత్రం మొదలగు వాటికి దారపు పోగులను ఉపయోగించడం



ఉదాత్త భాగంగా పరిగణిస్తారు. అలాగే ఈ రోజున సోదరీ సోదరీమణులు సోదరులకు రక్షాబంధన్ కట్టి ఆశీర్వాదం పొందుతారు.

# పొదుపు సంఘాల సమాచారం కావాలని వినతి..



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మథర్ థెరిస్సా మహిళా పొదుపు సమితిలో గల ఆర్థిక లావాదేవాలపై సమాచారం కోరుతూ నామని హరీష్ శుక్రవారం మంథని మున్సిపల్ లో వినతి పత్రం సమర్పించారు. మథర్ థెరిస్సా మహిళా పొదుపు సమితిలో గల ఆర్థిక లావాదేవీలు, వడ్డీ రేట్లు, సంస్థ యొక్క పరిమితి అనుమతులు, సంస్థ ప్రతివాది ఆడిట్ కాపీ, సంస్థ ఇతర ఆదాయ మార్గాలు, సిబ్బంది సంఖ్య, సిబ్బంది విద్య అర్హతలు, సిబ్బంది జీతభత్యాలు, మహిళా సభ్యురాల ప్రస్తుత సంఖ్య, ప్రారంభ దశలో ఉన్న సంఖ్య తదితర విషయాలపైన పూర్తిస్థాయి సమాచారం అందించాలని హరీష్ కోరారు. లెక్కలు అడిగిన వారిని, సభ్యులకు సమాచారం లేకుండానే తొలగించడం జరుగుతుంది అని ఆరోపించారు

# ఎన్ ఆర్ ఐ కోనేరు శశాంక్ జన్మదిన వేడుకలు..





యాదవరావు ప్రత్యక్ష సాక్షి కోటగిరి

నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండల కేంద్రంలో శుక్రవారం రోజున కోనేరు శశాంక్ జన్మదిన సందర్భంగా పండగ వాతావరణం నెలకొంది.. బాన్సువాడ నియోజకవర్గ బీజేపీ శ్రేణులు భారీ కటౌట్ ను ట్రాక్టర్ పై ఊరేగించారు. తెలుపు షర్ట్, బ్లూ జీన్స్, కాషాయం కండువాతో చేతులు ఊపుతున్న భారీ కటౌట్, కింద హ్యాపీ బర్తడే అంటూ రంగు రంగుల బ్యానర్. వెనుకవైపు

ఆటోలు, బస్సులు, బైకుల మధ్య దుమ్ము రేపుతూ సాగిన ఈ ర్యాలీ చూసి స్థానికులు కూడా ఆగి సెల్ఫీలు తీసుకున్నారు. డప్పుల మోత, తెలుగు ఫోక్ పాటతో వాతావరణం అంతా పండుగలా మారిపోయింది. ఈ సందర్భంగా శశాంక్ మాట్లాడుతూ నా లక్ష్యం ఒక్కటే – ప్రజలకు అందుబాటులో ఉండటం. కోనేరు ట్రస్ట్ ద్వారా నిరుపేదలను, చదువుకునే పిల్లలను ఆదుకోవడమే నా జన్మదినానికి నిజమైన కానుక

బాధిత కుటుంబాలకు అనారోగ్యంతో బాధపడుతున్న 30 కుటుంబాలకు జన్మదిన సందర్భంగా ఆర్థిక సాయం అందజేశారు, రాఖీ పండుగ సందర్భంగా రాఖీ కట్టిన ఆడబిడ్డలకు కానుకగా చీరలు పంపిణీ చేశారు ఇటీ సేవ కార్యక్రమాలు చూసి పోతంగల్ ,కోటగిరి ఉమ్మడి మండల పాత్రికేయ మిత్రులు కోనేరు శశాంక్ కు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమాలతో పుట్టినరోజు అంటే కేకులు, హంగామా కాదు – ప్రజల్లో ఉండటమే అని నమ్మే మన శశాంక్ అన్నకు బాన్సువాడ నియోజకవర్గ ఆయా మండలాల నుంచి వచ్చి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రుద్రూర్ బిజెపి మండల అధ్యక్షుడు హరికృష్ణ, కోటగిరి బిజెపి మండల అధ్యక్షుడు నవీన్, పోతంగల్ ప్రకాష్ పటేల్, తీర్మలపూర్ విజయ్, పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ ఆప్యాయత అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని సంజయ్‌హాహాసోదరి డా సమతహాహాసంజయ్ కి రాఖీ కట్టారుహాహాఅలాగే కోరుట్ల ఎమ్మెల్యే డా సంజయ్ కల్వకుంట్లహాహానియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు రాఖీ పండుగ కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేస్తుందనిహాహాఅన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలు ఆప్యాయతలు ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు ఈ పవిత్రమైన రోజున ప్రతి కుటుంబంలో ఆనందం సంతోషం శాంతిహాహాసౌభాగ్యం వెల్లివిరియాలని ఎమ్మెల్యే సంజయ్‌హాహాకోరుకున్నారు నియోజకవర్గ ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు.

# అన్నా చెల్లెల బంధానికి ప్రతీక రాఖీ : మంథని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ

టీ. సత్య నారాయణ గౌడ్. ప్రతేక సాక్షి రిపోర్టర్ మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని రాఖీ పండుగను పురస్కరించుకుని శుక్రవారం మంథనిలోని రాజగృహాలో రక్షా బంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పుట్ట శైలజ. మాట్లాడుతూ అనాదిగా రాఖీ పండుగకు ఒక ప్రత్యేకత ఉందని, అక్కకు, చెల్లెకు ప్రాణం పోయేవరకు తోడుగా ఉంటానని భరోసా కల్పించేలా రాఖీ కడుతారని ఆమె తెలిపారు. రాఖీ పండుగతో సోదరబావం పెంపొందుతుందని, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు రాఖీ పండుగను ఎంతో ఆనందంగా జరుపుకుంటారని నాకు నీవు రక్షా...నేను నీకు రక్షా మనమంతా దేశానికి రక్ష అంటూ మంథని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పుట్ట శైలజ పలువురు ముస్లిం, మైనార్టీ నాయకులకు



మరియు పార్టీ కార్యకర్తలకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా మంథని నియోజకవర్గ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# కిటకిటలాడిన మెట్‌పల్లి

## బస్టాండ్ రాఖీ పండక్కి స్పెషల్ బస్సులు..



డి సుధాకర్ ప్రత్యక్షహాసాక్షిహా మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లిహాహాతెలంగాణహాహారాఖీ పండగ వేళ ప్రయాణికులకుహాహారాఖీ పౌర్ణమి సందర్భంగాహా ప్రయాణికుల రద్దీతో కిటకిటలాడినహామెట్‌పల్లి బస్టాండ్ హాప్రత్యేక బస్సులుహాఆర్టీసీ అధికారులుహాహానడుపుతున్నట్లు నడపనున్నట్లు తెలిపారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ విస్తృత ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఆర్టీసీ అధికారులు ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండాహాహాసహాయం చేస్తున్నారుహాహాకాగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో జగిత్యాల కోరుట్ల మెట్‌పల్లి ప్రధాన బస్టాండ్లు రద్దీగా మారాయి.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com